


కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 218 | ఆదివారం 10- ఆగస్టు 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

# నాకు 73ఏళ్ళు ..
## ఇంక ఏ వైపు చూసేట్లు ఉంది
### : మల్లారెడ్డి



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికైతే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని.. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలిగే ఆలోచనతో ఉన్నానని మనసులో మాట బయటపెట్టారు. రాఖీ పండుగ సందర్భంగా.. తన అక్కాచెల్లెళ్లతో రాఖీ కట్టించుకున్న అనంతరం శనివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాఖీ పండగంటే తనకు ఎంతో ఇష్టమన్న మల్లారెడ్డి.. ఈ పండుగ నాడే తన ఇంజనీరింగ్ కళాశాలలు ప్రారంభించానని చెప్పారు.

# తిరిగి దాడి చేయడానికి ఏమాత్రం ఆలోచించం..
## సోయం బాపూరావు వార్నింగ్



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** ఆదివాసీ గిరిజనులపై దాడి చేయడం హేయమైన చర్యగా మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాబురావు అభివర్ణించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. మంచిర్యాల జిల్లా జన్నారంలో ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు దాడి చేసి.. వారిపై అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు.

● హైదరాబాద్‌కు ప్రతిష్టాత్మక ముఖద్వారం ● హిమాయత్ సాగర్ వద్ద ఎకో థీమ్ పార్క్, బాపూఘాట్ వైపు ఐకానిక్ టవర్ ఏర్పాటు చేయాలి ● ప్రపంచంలోనే ఎత్తైన టవర్ గా గాంధీ సరోవర్ వద్ద ఐకానిక్ టవర్ నిర్మాణానికి సీఎం ప్రతిపాదన ● మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ పనులకు వేగం పెంచండి: రెండు నెలల్లో టెండర్లు పిలవాలని రేవంత్ ఆదేశం ● ఓఆర్ఆర్ పై ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి 'గేట్ వే అఫ్ హైదరాబాద్'గా తీర్చిదిద్దాలి: సీఎం సూచన ● హైదరాబాద్‌కు నూతన ముఖచిత్రం: హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు కనెక్టివిటీ ప్లాన్ ● ఉస్మాన్ సాగర్ - హిమాయత్ సాగర్ నీటిని సమర్థంగా వినియోగించేందుకు సమగ్ర ప్రణాళిక



# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్ ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్ పై గేట్ వే అఫ్ హైదరాబాద్ నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి మరోవైపున బాపూ ఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని.. అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్ కు చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే అఫ్ హైదరాబాద్ గా డిజైన్ చేయాలని సీఎం అదేశించారు.

బాపూఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్ గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని సూచించారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్త ఫ్లైఓవర్ నిర్మించాలని, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్ లా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్ కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు.

# అందుకే బండి సంజయ్‌ను
## అధ్యక్ష పదవి నుంచి తొలగించారు



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** బీజేపీ-కాంగ్రెస్ రెండు ఒకటేనని, అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు నత్తనడకన సాగుతుందన్న కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కౌంటరిచ్చారు. అసలు బీజేపీ-బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారన్నారు. సికింద్రాబాద్ ఎంపీ టిక్కెట్‌ను ఒక బీసీ నుంచి, రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ నుంచి కిషన్‌రెడ్డి లాక్కున్నారన్నారు.

# ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం
## : మంత్రి పొన్నం ప్రభాకర్



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు.

# సినీ కార్మికుల వేతనాల పెంపునకు
## నేను హామీ ఇవ్వలేదు: చిరంజీవి

● కార్మిక సంఘాలతో సమావేశం జరగలేదని స్పష్టం ● ఫిలిం ఛాంబర్‌దే తుది నిర్ణయం - పరిశ్రమ సమస్యల్లో వ్యక్తిగత హామీలు సరిపోవు ● తప్పుడు ప్రచారాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన చిరంజీవి



# వారు ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు
## .. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్‌పై
## ప్రమాణానికి సిద్ధం

● ఏ గుడికి రమ్మంటారో కేటీఆర్ టైమ్, డేట్ చెప్పాలి ● సీబీఐతో ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు చేపట్టాలి ● నా ఫోన్‌తో పాటు సీఎం రేవంత్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు ● బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య గుట్టుచప్పుడు కాకుండా స్నేహం ● 6 వేల ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి -ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- బండి సంజయ్



# రాఖీ పౌర్ణమి వేడుకల్లో గరికె ఫ్యామిలీ



# సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి
## : డిప్యూటీ సీఎం

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ విధాన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం అమలుపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల పార్కింగ్, క్యాంటీన్ ప్లాన్లు హైదరాబాద్ కు పంపాలని డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్లు అన్నీ కూడా ఒకే నమూనాలో నిర్మించినందున సోలార్ పవర్ ప్లాంట్ లో ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు హైదరాబాద్ నుంచి పంపిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.



# అది మా అడ్డా.. వాళ్లది కాదు
## : ఎంపీ శబరి

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలంటూ టీడీపీ , వైసీపీ నేతలు ఓట్లు అడుగుతున్నారు. పులివెందుల్లో సత్తా చాటాలని రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయి.



# కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్‌పై ప్రమాణానికి సిద్ధం

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను మాజీ మంత్రి కేటీఆర్.. ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రమాణానికి సిద్ధమని.. ఏ గుడికి రమ్మంటారో కేటీఆర్ టైమ్, డేట్ చెప్పాలని బండి సంజయ్ సవాల్ విసిరారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష అని స్నేహంలో ఉన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను బీఆర్ఎస్ ప్రశ్నించడం లేదు. కేటీఆర్ సోదరి కవితనే.. తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై నేను ప్రమాణానికి సిద్ధం. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రమాణం చేస్తాడా?. నా సవాల్‌కు కేటీఆర్ సిద్ధమా?. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు బీఆర్ఎస్‌ను వదిలేసి బయటికి రావాలి. కాళేశ్వరం రిపోర్ట్ వచ్చాక ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని ప్రశ్నించారు.

సిట్ అధికారులకి నా దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చాను. సిట్ అధికారులు నిజాయితీపరులు. కానీ పరిమితులు తక్కువగా ఉన్నాయి. కానీ ప్రభుత్వంపై నమ్మకం లేదు. ఫోన్ ట్యాపింగ్ విచారణను సీబీఐకి అప్పగించండి. దాదాపు ఆరు వేలకు పైగా ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి. ప్రభాకర్ రావు ఐజీ అని తప్పుడు సమాచారం కేంద్రానికి ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని ఆయనను విచారణకి పిలుస్తారా?. ఎస్ఐబీ దేని కొసం పనిచేయాలి.. కేవలం మావోయిస్టుల కోసం పని చేయాలి. మావోయిస్టు సానుభూతిపరులుగా మా పేర్లు పోలీసులకు పంపారు. ఇలా ఫోన్లు ట్యాపింగ్ చేస్తారా?. హరీష్ రావు, కవిత ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి. వారిని కూడా విచారణకి పిలవాలి అని వ్యాఖ్యలు చేశారు.

# అది మా అడ్డా.. వాళ్లది కాదు: ఎంపీ శబరి

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలంటూ టీడీపీ , వైసీపీ నేతలు ఓట్లు అడుగుతున్నారు.



పులివెందుల్లో సత్తా చాటాలని రెండు పార్టీలు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయి. సాంప్రదాయంగా పులివెందుల తమ అడ్డా అని, అక్రమంగా గెలిచేందుకు టీడీపీ నేతలు ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే పులివెందులలో ఎలాగైనా సరే జెండా ఎగరవేస్తామని టీడీపీ శ్రేణులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

తాజాగా టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి తరపున ఎంపీ బైరెడ్డి శబరి పులివెందుల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పులివెందుల జగన్ అడ్డా కాదని, తెలుగుదేశం పార్టీ కంచుకోట కాబోతోందన్నారు. టీడీపీ సభ్యులంతా పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో పాల్గొటారని తెలిపారు. గత ఐదేళ్లు సీఎంగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి పులివెందులకు ఏం చేశారో తెలపాలని చెప్పారు. కడప స్టీల్ ప్లాంట్ అని చెప్పి ఒక్క ఇటుక కూడా పెట్టలేదని విమర్శించారు. కేంద్రం నుంచి కొప్పర్తికి రూ. 1500 కోట్లు విడులైతే ఆ డబ్బులను మళ్లించారని ఆరోపించారు. గత ఐదేళ్ల పాటు వైసీపీ నేతలకు దోచుకోవడం తప్ప పులివెందులకు ఏమీ చేయలేదని బైరెడ్డి శబరి విమర్శించారు.

# ఆర్టీసీ సిబ్బంది పని తీరు అద్భుతం

## : మంత్రి పొన్నం ప్రభాకర్

**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.

# అందుకే వారికి రాహుల్ గాంధీ అధిక ప్రయారిటీ ఇస్తారు: మహేష్ కుమార్ గౌడ్



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** యువజన కాంగ్రెస్ పార్టీకి గుండెకాయ లాంటిదని, అందుకే రాహుల్ గాంధీ యువతకు అధిక ప్రాధన్యత ఇస్తారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన దృష్టి నిత్యం యువజన కాంగ్రెస్‌పైనే ఉంటుందని తెలిపారు. యువజన కాంగ్రెస్ నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాలు నాంపల్లిలోని ఇందిరా భవన్ కార్యాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, జూపల్లి కృష్ణరావు, మాజీ ఎంపీ హనుమంత రావు ముఖ్య?అతిథులుగా హాజరయ్యారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకులు రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'అందుకే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారు'

మొదటి పేజీ తరువాయి

ఇక జూబ్లీహిల్స్‌శాసనసభ ఉప ఎన్నికలో భాగంగా తమ అభ్యర్థి గురించి ఇంకా సర్వే జరుగుతుందని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోతే పోటీ పెట్టకుండా ఉండే సాంప్రదాయాన్ని కేసీఆర్ బ్రేక్ చేశారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

అదే మా తపన

లోకల్ బాడీ ఎన్నికల అంశానికి సంబంధించి కాంగ్రెస్ మంచి సమన్వయంతో ఉందన్నారు మహేస్ గౌడ్. రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలనేది తమ తపన అని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లో ఇస్తున్న ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. జనహిత పాదయాత్ర తనదని,కొందరు ప్రచారం చేస్తున్నట్లుగా ఆ పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ది కాదన్నారు. తమ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆమోదించాకే ఆ పాదయాత్రను ప్రారంభించామన్నారు.

# సోలార్ విద్యుత్ ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి

## : డిప్యూటీ సీఎం

మొదటి పేజీ తరువాయి



గ్రామ పంచాయతీ బిల్డింగ్ మొదలుకొని సెక్రటేరియట్ వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన వివరాలకు సంబంధించి కలెక్టర్లు వారం లోపు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయానికి పంపాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు , ఉన్నత విద్యాసంస్థల భవనాలపై కూడా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించిన భవనాల వివరాలు పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కలెక్టర్లు ఎక్కడ అలసత్వం ప్రదర్శించకుండా వారంలోగా వివరాలు అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌లో 5 పాక్ ఫైటర్ జెట్స్ కూల్చేశాం.. ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ టైంలో పాకిస్థాన్‌కు చెందిన ఐదు యుద్ధ విమానాలను కూల్చేశామని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. అంతేగాక సుమారు 300 కిలోమీటర్ల దూరం నుంచి ఒక నిఘా విమానాన్ని కూడా ధ్వంసం చేశామని తెలిపారు. ఉపరితలం నుండి గగనతల లక్ష్యాన్ని ఛేధించడంలో ఇదే రికార్డు అని చెప్పారు. బెంగళూరులో శనివారం జరిగిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కాత్రే స్మారక ఉపన్యాసంలో అమర్‌ప్రీత్ ప్రసంగించారు. భారత్ పాక్ ఘర్షణ సమయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గొప్పగా పని చేసిందని కొనియాడారు. ఇటీవల రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్–400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ గా నిలిచిందని, అది అద్భుతమైన పని తీరు కనబర్చిందని ప్రశంసించారు. పాక్ వద్ద లాంగ్ రేంజ్ గైడెడ్ బాంబులు ఉన్నప్పటికీ వాటిని ఆదేశం ఉపయోగించలేక పోయిందన్నారు. వారు భారత్ లోకి చొచ్చుకురాలేకపోయారని తెలిపారు. పాకిస్తాన్‌లోని వైమానిక స్థావరాలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని, వాటిలో ఎఫ్–16 జెట్‌లను ఉంచిన జాకోబాబాద్ వైమానిక స్థావరం కూడా ఉందని వెల్లడించారు.

రాజకీయ నాయకత్వం భేష్

భారత్ రాజకీయ నాయకత్వంపై అమర్ ప్రీత్ ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడానికి రాజకీయ సంకల్పమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. సైన్యానికి స్పష్టమైన ఆదేశాలు అందాయని, వాటిపై ఎటువంటి ఆంక్షలు విధించలేదని తెలిపారు. అందువల్ల ప్రణాళికలు వేయడానికి, అమలు చేయడానికి మాకు పూర్తి స్వేచ్ఛ లభించిందని చెప్పారు. మూడు సైన్యాల మధ్య పూర్తి సమన్వయం ఉందని, సీడీఎస్ పదవి ఎంతో మార్పు తెచ్చిందని నొక్కి చెప్పారు. అందరినీ ఒక చోట చేర్చడానికి ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

90 గంటల్లోనే బీభత్సం

భారత దళాలు పాక్‌పై స్పష్టంగా పైచేయి సాధించాయని, కేవలం 80–90 గంటల్లోనే పాక్‌కు నష్టం కలిగించాయని తెలిపారు. దాడులు కొనసాగితే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని గ్రహించిన పాక్ ముందుకు వచ్చి డీజీఎంతో స్థాయి చర్చలకు పిలుపునిచ్చిందని చెప్పారు. దీనికి వెంటనే అంగీకరించామన్నారు. 'మేము బాలాకోట్‌లో వైమానిక దాడులు చేసినప్పుడు దానికి సంబంధించిన ఆధారాలను సేకరించలేకపోయాం. కాబట్టి దానిపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తారు. కానీ ఈసారి ఏమి సాధించామో ప్రపంచానికి తెలియజేశాం, దీనికి ఎంతగానో సంతోషిస్తున్నా అని చెప్పారు. కాగా, పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్ ఉగ్రస్థావరాలపై దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోయారు. అయితే పాకిస్తాన్ వైమానిక దళానికి జరిగిన నష్టం గురించి ఎయిర్ ఫోర్స్ బహిరంగంగా వెల్లడించడం ఇదే మొదటిసారి.

# గేట్ వే ఆఫ్ హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తైన టవర్ గా నిర్మించాలని సీఎం సూచించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఎంత ఎత్తున నిర్మించాలనేది అంచనాకు రావాలని సీఎం సూచించారు.

రెండు నెలల్లో టెండర్లు:

తాగు నీటితో పాటు వరద నీటి నిర్వహణకు వీలుగా మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ఉండాలని, వివిధ దేశాల్లో అమల్లో ఉన్న ప్రాజెక్టు నమూనాలు పరిశీలించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ తాగు నీటిని హైదరాబాద్ నగర అవసరాలు తీర్చేందుకు మరింత సమర్థంగా వినియోగించుకునేలా ప్లానింగ్ చేయాలన్నారు. స్థలం వృథా కాకుండా మూసీ పరివాహక ప్రాంతం ఇరువైపులా అండర్ గ్రౌండ్ లో భారీగా వాటర్ స్టోరేజ్ సంప్ నిర్మించే సదుపాయాలు.. అక్కడి నుంచి వాటర్ ట్రాన్స్ పోర్ట్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గాంధీ సరోవర్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసే పనులకు వాటర్ ఫ్లో స్టడీస్ పక్కాగా చేసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. రెండు నెలల్లో టెండర్లు పిలిచేందుకు వీలుగా పనుల వేగం పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను అదేశించారు.

# సినీ కార్మికుల వేతనాల పెంపునకు నేను హామీ ఇవ్వలేదు: చిరంజీవి



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** సినీ కార్మికుల వేతనాల వివాదం రోజుకో ఆసక్తికర వార్తతో ముందుకొస్తోంది. తాజాగా ఈ వివాదం విషయంలో మెగాస్టార్ చిరంజీవి వార్తల్లోకెక్కారు. ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకునే కొంతమంది వ్యక్తులు.. తాను వారిని కలిశానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కార్మికుల 30 శాతం వేతన పెంపు వంటి వారి డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు.

సినీ కార్మికులకు 30శాతం వేతనాలు పెంచి, తాను త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తానని హామీ ఇచ్చినట్లు మీడియాకు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చిరంజీవి పేర్కొన్నారు. తాను కార్మికుల సంఘాల నుంచి ఎవరినీ కలవలేదని మెగాస్టార్ తేల్చి చెప్పారు. ఇది ఒక పరిశ్రమ సమస్య అని, తనతో సహా ఏ వ్యక్తీ దీన్ని పరిష్కరించడానికి ఏకపక్ష హామీలు ఇవ్వలేరని వివరించారు. ఫిల్మ్ ఛాంబర్ అనేది తెలుగు చలనచిత్ర పరిశ్రమకు అత్యున్నత సంస్థ మాత్రమే అని తెలిపారు. ఆ సంస్థ మాత్రమే.. సమష్టిగా సంబంధిత వారందరితో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారాన్ని కనుగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గందరగోళం సృష్టించే ఇటువంటి నిరాధార, ప్రేరేపిత వాదనలన్నింటినీ ఖండిస్తున్నట్లు చిరంజీవి చెప్పుకొచ్చారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో వర్కర్స్ ఫెడరేషన్‌కు చెందిన కార్మిక సంఘాలు వేతనాల పెంపు కోసం సినిమా షూటింగ్‌లను నిలిపివేసి బంద్ కొనసాగిస్తున్నాయని తెలిసిందే. వర్కర్ల ప్రధాన డిమాండ్ వేతనాలను 30 శాతం మేర పెంచాలని. దీనిపై ఫెడరేషన్ ప్రతినిధులు ఇప్పటికే ఫిలిం ఛాంబర్‌తో చర్చలు జరిపారు. అయితే చర్చలపై నిర్మాతలు సరిగ్గా స్పందించకపోవడంతో నిరసనగా బంద్ ప్రకటించారు. అయితే సినీ కార్మికుల వేతనాల పెంపు విషయంపై చిరంజీవితో నిర్మాతలు సమావేశమై చర్చలు కూడా జరిపారు. రోజుకో మలుపు తీసుకుంటున్న సినీ కార్మికుల వేతనాల పెంపు వివాదం ఎలా పరిష్కారం అవుతుందో అనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నాకు 73ఏళ్ళు .. ఇంక ఏ వైపు చూసేట్లు ఉంది: మల్లారెడ్డి

మొదటి పేజీ తరువాయి

రాజకీయంగా బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని.. తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని మల్లారెడ్డి చెప్పారు.

తనకు 73సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని మీడియా ప్రతినిధులను ప్రశ్నించారు. "ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యా. ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటా" అని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని అన్నారాయన.

# తిరిగి దాడి చేయడానికి ఏమాత్రం ఆలోచించం.. సోయం బాపూరావు వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఆదివాసీ గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే మేము తిరిగి దాడులు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి వాటికి పోలీసులు సహకరించొద్దని కోరారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండి.. జీవో నెంబర్ 49 రద్దు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివాసీ బిడ్డ తమకున్న హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకోసం భారత రాజ్యాంగాన్ని చదవాలని పిలుపునిచ్చారు. మరోసారి ఆదివాసీల వైపు కన్నెత్తి చూస్తే.. మా తడాఖా ఏంటో చూపిస్తామని ఫైర్ అయ్యారు.

# వారు ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు.. మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు.

హక్కులను తెలియజేయండి..

దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సీతక్క చెప్పారు. రాజ్యాంగం లేకపోతే మనకు రాజ్యాంగ ఫలాలు అందవని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు అటవీ ప్రాంతాల్లో నీళ్లు, నిధులు అడవులను ఆక్రమిస్తున్నాయని మండిపడ్డారు. ఆ విషయాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులు తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి హక్కులను తెలియజేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలదే అని ఆమె సూచించారు.

ఆదివాసీ చరిత్రను రికార్టు చేయండి..

తాను ఈ స్థాయిలోకి రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఎన్ని సమస్యలున్నా తాను విద్యను ఆపలేదని గుర్తు చేశారు. అందుకే విద్యా రంగంలో ఆదివాసీలు రాణించాలని హితవు పలికారు. ఎదిగి వచ్చిన ఆదివాసీ బిడ్డలు తోటి సమాజం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలన్నారు. మీతో కలిసి నడవడానికి సిద్ధంగానే ఉంటామని పేర్కొన్నారు. ఆదివాసీ చరిత్రను తవ్వండి, పురాతన ఆనవాలను గుర్తించండి, మన చరిత్ర రికార్డ్ చేయండని ఉద్ఘాటించారు. అప్పుడే మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు బలంగా తెలియజేయగలమని చెప్పుకొచ్చింది. ప్రకృతి మీద ఆధారపడి ఎదిగే జాతి మనది. ఈ ప్రత్యేకతను మనం కాపాడుకోవాలని అని తెలిపారు. మన జాతులు అంతరించి పోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని మంత్రి సీతక్క స్పష్టం చేసింది.

# తెలంగాణలో ఎన్టీపీసీ మరో భారీ పెట్టుబడి..

## సీఎంను కలిసిన బృందం



**న్యూస్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీ ముందుకు వచ్చింది. సోలార్, విండ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో దాదాపు రూ.80 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎన్టీపీసీ సీఎండీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో రేవంత్ రెడ్డిని ఇవాళ ఎన్టీపీసీ సీఎండీ గురుదీప్ సింగ్ బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఈ టీమ్ వివరించింది. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ద్వారా 6700 మెగావాట్ల ఉత్పత్తికి అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా ప్రిన్స్ మహేష్ బాబు బర్త్ డే వేడుకలు

**ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణీ చేసిన మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొదుమూరి సురేష్ బాబు**



**కొత్తగూడెం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** ప్రముఖ సినీ నటుడు ప్రిన్స్ మహేష్ బాబు 50వ పుట్టినరోజు వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నగరంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మహేష్ బాబు ఫాన్స్ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కొదుమూరి సురేష్ బాబు ఆధ్వర్యంలో పేషంట్లకు అరటిపండ్లు, బ్రేడ్స్, బిస్కెట్స్ పంచడం జరిగింది. అనంతరం ప్రిన్స్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెండ్ కొదుమూరి సురేష్ బాబు మాట్లాడుతూ.. నటనలో తండ్రికి తగ్గ తనయుడిగా ప్రిన్స్ మహేష్ బాబు తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని, సమాజ సేవా కార్యక్రమాలలోనూ ముందుండి ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలబడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వల్లాల రమణ (దివ్య ట్రెండ్స్), ఎం.డి అఖిల్, ఎన్. వీరన్న, కొయ్యడ నగేష్, బి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాపు సీతాలక్ష్మి నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు



**కొత్తగూడెం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరం కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసంలో ఘనంగా రాఖి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసానికి వచ్చి రాఖీ కట్టించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామ గ్రామాన వాడవాడలో రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారని . అన్నా చెల్లెలు,అక్క తమ్ముళ్లు ఆప్యాయతకు ప్రతీక రక్షాబంధన్ అన్నారు. సోదరి సోదరుని క్షేమం కోరుతూ సోదరుడు సోదరికి ఎల్లవేళలా రక్షణగా నిలవాలన్న గొప్ప సందేశం ఇచ్చేది రాఖీ పౌర్ణమి అని, ఈ ప్రేమను బంధానికి చిహ్నామే రాఖీ పండుగ జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరుపుకునే ఈ పండుగ ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి అన్న,తమ్ముడు రాఖీ కట్టి వెళుతుంటారని, వీరందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అక్కా చెల్లెళ్లకు,ఆడపడుచులకు, మహిళలు రాఖీ పౌర్ణమి జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లాపూర్ ధర్మారావు, యూసుఫ్, పరమేష్ యాదవ్, కొండ వేణుగోపాల్, లక్ష్మణ్, విజయ్, సత్యనారాయణ, కాజా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంతన్న పాలన రాష్ట్ర ప్రజలకు శ్రీరామ"రక్ష"

**ముఖ్యమంత్రికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కొల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు కల్పనా చౌదరి**



**కొత్తగూడెం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ న్యాయపరమైన సుభిక్ష పాలనను అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి అన్నారు. అన్నాచెల్లెల సౌభ్రాత్వాన్ని చాటి చెప్పేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా మహిళలు జరుపుకుంటున్న రాఖీ పండుగను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారత కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మహిళల పట్ల గౌరవాన్ని పెంచడమే కాకుండా మనోధర్యంగా అడుగు ముందుకు వేసి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి సారధ్యంలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, అందుకే రాష్ట్రానికి శ్రీరామరక్ష పాలన అందిస్తూ ఆడపడుచులకు పెద్దన్నయ్యలా సుస్థిరపాలన అందిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి మహిళల అభీష్టం మేరకు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుతూ మరింతగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళల పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని కోరారు.

# అడవి నుండి ఆదివాసీలను వేరు చేసే కుట్రలను తిప్పికొడదాం

**ఆదివాసి హక్కుల రక్షణకై భవిష్యత్తు పోరాటాలు**

**ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



**కొత్తగూడెం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** కార్పొరేటు శక్తుల లాభాల కోసం అడవి నుండి ఆదివాసీలను దూరం చేసే కుట్రను తిప్పి కొట్టాలని ఆదివాసి హక్కుల రక్షణకై పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కొమరం భీం కాలనీలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి ప్రపంచ ఆదివాసి హక్కుల దినోత్సవంగా ప్రకటించినప్పటికీ ఏ దేశం కూడా వారి హక్కులను కాపాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి భారతదేశంలో ఆదివాసీలను అడవి నుండి వేరు చేసి వేల సంవత్సరాల నుండి ఆదివాసీలు కాపాడుతున్న అడవులను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా కట్టపెట్టే కుట్రలు నేటి పాలకులు, ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. గిరిజన చట్టాలు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో గిరిజనులకు హక్కులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆయన ఆరోపించారు. నేటికీ పోడు సాగు చేసుకుంటున్నా గిరిజనులకు పట్టాలు ఇవ్వకపోగా ఫారెస్ట్ మరియు ప్రభుత్వాల వేధింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి హక్కుల రక్షణకై పోరాటాలు నిర్వహించే కర్తవ్యం తీసుకోవాలని అడవులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు జబ్బా సంధ్య, సిద్ధల రాములు, నసూర్, రామ కోటమ్మ, నాగమణి, భారతమ్మ, నరసింహారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం లేని బీజేపీ

**▸▸ గాజాలో మారణహోమానికి మతం రంగు పులిమే చర్యలు ▸▸ శాంతి ర్యాలీపై బీజేపీ నేత సుధాకర్రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం ▸▸ ప్రజలను తప్పుదోవ పట్టించేలా చౌకబారు రాజకీయాలు ▸▸ భారత విదేశాంగ విధానానికి భిన్నంగా మోడీ వైఖరి ▸▸ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు సున్నా, పువ్వాళ్ల, దండి, పగడాల, గోకినేపల్లి, లక్ష్మీనారాయణ**



**ఖమ్మం ప్రతినిధి, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** పాలస్తీనాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణ హెరీమాన్ని వ్యతిరేకిస్తూ... ప్రపంచశాంతిని కోరుతూ ఈనెల 7వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన శాంతి ర్యాలీకి అపూర్వ జనాదరణ రావటాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని అఖిలపక్షాల నేతలు, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ (ఎంఎల్) సూస్టైన్ జిల్లా కార్యదర్శులు సున్నా నాగేశ్వరరావు, దండి సురేష్, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. మానవత్వాన్ని మరిచి బీజేపీ జాతీయ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి శాంతి ర్యాలీపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత దారుణమైన మారణ హెూమాన్ని గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తోందన్నారు. ఇప్పటికే 80వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినా మానవత్వం లేకుండా బీజేపీ వ్యాఖ్యలు చేస్తుండటాన్ని ఖండించారు. ఖమ్మంలోని సీపీఐ(ఎం) జిల్లా కాద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు మాట్లాడారు.

బీజేపీకి మనస్సు...మానవత్వం లేదు

బీజేపీర్ మనస్సు, మానవత్వం లేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచశాంతిని కాంక్షిస్తూ ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తే బీజేపీ నేత పొంగులేటి సుధాకర్రెడ్డి ఓట్ల కోసం ప్రచారమంటూ చౌకబారు వ్యాఖ్యలు చేయటం అర్ధరహితమని ఖండించారు. దేశం, రాష్ట్రం, జిల్లాలో ఉన్న సమస్యల్లో వేటిపై బీజేపీ పోరాటాలు చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆందోళనలు చేయటంలో కమ్యూనిస్టులను మించిన పార్టీలు ఏవైనా ఉన్నాయా అన్నారు. ఇజ్రాయిల్ మారణహెూమంలో భాగంగా గాజా ప్రజలపై బాంబులు వేయటమే కాకుండా ఆకలితో మాడుస్తున్నారని, సహాయక చర్యలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మహాత్మాగాంధీ సైతం పాలస్తీనా ప్రజలకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటిరీ మోడీ ప్రభుత్వం భారత విదేశాంగ విధానానికి భిన్నంగా వ్యవహరించటం అత్యంత దారుణమన్నారు. పాలస్తీనాకు 149 దేశాలు మద్దతిస్తే మోడీ ప్రభుత్వం ఇజ్రాయిల్ తో అంటకాగుతోందన్నారు. యుద్ధానికి కావాల్సిన పరికరాలు మనదేశం నుంచి సరఫరా చేస్తుండటందుర్మార్గమన్నారు. బీజేపీకి మతం తప్ప ఏ సమస్య పట్టదన్నారు. తానే భారత్– పాకిస్తాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే మోడీ ఎందుకు ఖండించటం లేదన్నారు. భారత ఆర్థికవ్యవస్థ మృత ఆర్థిక వ్యవస్థ అని వ్యాఖ్యానించినా ఖండించటం లేదన్నారు. దిగుమతులపై అమెరికా 50శాతం పన్నులు పెంచినా బీజేపీకి పట్టడం లేదని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థల విద్యార్థులు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న విషయాన్ని బీజేపీ నేతలు గ్రహించాలన్నారు.

బీజేపీది గాడ్సే మనస్థత్వం

బీజేపీది గాడ్సే మనస్థత్వం అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ప్రాణనష్టం జరిగినప్పుడు స్పందించాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం బీజేపీ నేతలకే చెల్లిందన్నారు. బీజేపీ వెలివేసిన పార్టీ... ఆదో పాసిస్ట్ పార్టీ అని సీపీఐ(ఎంఎల్) మాస్టైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. హిట్లర్ పంథాను అనుసరించే పార్టీ అన్నారు. ఓట్ల దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిన పార్టీగా పేర్కొన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో ఎలాంటి పాత్రలేని పార్టీ బీజేపీ అని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు. బీజేపీకి ఏనాడూ ప్రజా సమస్యలపై పోరాడిన నేపథ్యం లేదన్నారు. విధ్వంసాలు చేసి ప్రాణాలు తీయటాన్ని ఖండిస్తూ ప్రదర్శన చేస్తే... సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయటం బీజేపీకే చెల్లిందని బీఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. కమ్యూనిస్టులు ఏ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారో చెప్పాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నేత లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఇజ్రాయిల్ యుద్ధకాండకు వ్యతిరేకంగా లక్షలాది మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చి శాంతి ర్యాలీలు నిర్వహిస్తుంటే కనిపించటం లేదా? అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్షాల నేతలు వై. విక్రమ్, అవుల అశోక్, శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి



**కెరటం న్యూస్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** శనివారం రోజంతా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పలు వివాహాలు, నిశ్చితార్థాలు, పరామర్శ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతగిరి మండలం శాంతినగర్‌లోని ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో నేలకొండపల్లి చెరువుమాధారం గ్రామానికి చెందిన ఈవూరి రామిరెడ్డి కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఏదులాపురం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో తిరుమలాయపాలెం ఏలువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల శ్యామసుందర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఖమ్మం సూర్యతేజ ప్రైమ్ హెూటల్‌లో సాంబశివ రెడ్డి మనుమడు నిశ్చితార్థం, గోపాలపురం గ్రామంలో బాణోత్ వెంకన్న కుమార్తె వివాహం, రఘునాథపాలెం వి. వెంకటాయ పాలెంలో ఇటీవల వివాహం అయిన ధరావత్ శంకర్ నాయక్ కుమార్తె దంపతులను ఆశీర్వదించారు. పెనుబల్లి మండలంలో జన్నారెడ్డి నర్సింహారెడ్డి భార్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, దమ్మపేట మందాలపల్లిలో సాయిల నర్సింహారావు తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే మండలంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో జెట్టి బాబూరావు కుమారుని వివాహానికి హాజరయ్యారు. పాల్వంచ ప్రశాంత్ కాలనీలో తుమ్మల శివారెడ్డి కుమారుని వివాహం, సీతారాంపట్నంలో మేదరమెట్ల వెంకటేశ్వర్లు మృతి పట్ల పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లోతువాగులో అనారోగ్యంతో ఉన్న తూము చౌదరిని పరామర్శించారు. చుంచుపల్లి విద్యానగర్ కాలనీలో కోనేరు చిన్ని మేనత్త మృతి పట్ల సంతాపం తెలిపారు. వైరా శబరి గార్డెన్స్‌లో చావా శ్రీనివాసరావు కుమారుని వివాహ రిసెప్షన్, ఖమ్మం లక్ష్మీ గార్డెన్స్‌లో మూలగండ్ల రమేష్ కుమార్తె వివాహం, స్వర్ణభారతి కళ్యాణమండపంలో బత్తుల బసవయ్య కుమార్తె వివాహ విందులో పాల్గొన్నారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా పర్యటించి పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.



# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ యాదవ్



**కొత్తగూడెం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మళ్ళ మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు కేరళలో జరిగిన జాతీయ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలలో 4బంగారు పతకాలు సాధించిన మల్లేష్ యాదవ్ ను పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు, కోచ్ షమీఉద్దీన్ శాలువ, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎందుకంటే దేశ భవిష్యత్తు యువతి, యువకుల పైనే ఆధారపడి ఉందని,యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉన్నట్టు అని అన్నారు. షమీ ఉద్దీన్ కోచ్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ నెగ్గడం,అదేవిధంగా ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతి, యువకులను రాష్ట్ర,జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యెర్రా కామేష్, వై.సుబ్రమణ్యం, ఎలక్ట్రికల్ ఏడి రవి, పాషా, లారెన్స్, పార్థు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రాఖీ సంబురాలు




**ఖమ్మం ఎడ్యుకేషన్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలు శనివారం ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల విద్యార్థులలో బాలికలు తమ తరగతి బాలుర ముంజేతికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. సోదర ప్రేమకు ప్రతీకగా నిలిచిన రాఖీ పౌర్ణమి వేడుకలను పాఠశాలలో ప్రతి తరగతిలో హుషారుగా నిర్వహించారు. విద్యార్థుల్లో సోదర భావాన్ని పెంపొందించడానికి నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సహోదర భావాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలను నిర్వహించామని తెలిపారు. పురాణాల కాలం నుండి రక్షాబంధన్ ఉత్సవాలకు మన దేశంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏ దేశంలోనూ లేని వేడుకలు అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములు నిత్యం రక్షణ కల్పించడానికి, శ్రేయస్సును ఆకాంక్షించడానికి ఉత్సవాలు జరుపుకునే సాంప్రదాయం ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుందని తెలిపారు.అమ్మ పదంలోని 'అ' నాన్న పదంలోని 'న్న' కలిసి అన్నగా తమ సోదరీమణులకు నిత్యం రక్షణ కవచంగా నిలుస్తున్న సాంప్రదాయ సంబంధ బాంధవ్యాలు మన సమాజం విలువను దశదిశలా చాటి చెప్తున్నాయని పేర్కొన్నారు. ఈ రక్షాబంధన్ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కర్నాటకలో మహిళ దారుణ హత్య

## 10 లోకేషన్లలో శరీర భాగాలు గుర్తింపు




**వెబ్ డెస్క్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** కర్నాటకలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. శరీరాన్ని ముక్కలుగా చేసి దుండగులు పలు ప్రాంతాల్లో వేయగా ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటన కర్నాటకలోని తుమకూరు జిల్లా కొరటగిరి తాలూకాలో చోటు చేసుకుంది. ఓ గ్రామంలో చనిపోయిన మహిళ చేయి భాగాన్ని కుక్క రోడ్డుపైకి తీసుకురాగా గ్రామస్థులు చూసి భయాందోళనకు గురయ్యారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ప్రారంభించారు.

కాగా మరో కిలో మీటర్ దూరంలోనే మహిళ మరో చేయి పడేసి ఉన్నట్టు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు ముమ్మరంగా గాలింపులు చేపట్టగా నియోజకవర్గంలోని దాదాపు పది లోకేషన్లతో తల, మొండెం ఇలా శరీర భాగాలను గుర్తించారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియలేదు. ప్రస్తుతం మహిళ శరీర భాగాల ఆధారంగా ఆమె ఎవరు అనే దానిపై విచారిస్తున్నారు. మృతురాలికి సంబంధించిన ఆధారాలు లభ్యమైతే ఈ దారుణానికి పాల్పడింది ఎవరనేది తేలే అవకాశం ఉంది.

# కేంద్ర మాజీ మంత్రి పుంజాలకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు



**హైదరాబాద్ బ్యూరో, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** దివంగత కేంద్ర మాజీ మంత్రి,బడుగు బలహీన వర్గాల దిక్సూచి జస్టిస్ పుంజాల శివశంకర్ కి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు. శివశంకర్ 96వ జయంతి (ఆగస్ట్ 10వతేదీ) సందర్భంగా ఆ మహనీయుడు దేశానికి చేసిన విశేష సేవలను ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో గుర్తు చేశారు. శివశంకర్ పట్టుదల, అవిరళ కృషి, కార్యదీక్ష వల్లే మొదట ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయన్నారు. పేద కుటుంబంలో జన్మించి ఢిల్లీ, పెషావర్,అమృత్ సర్ తదితర చోట్ల తిరిగి అష్టకష్టాలు పడుతూనే విద్యపై మమకారంతో డిగ్రీ పట్టా అందుకున్న చైతన్యమూర్తి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. దళితబడుగు బలహీన వర్గాల ప్రజల పట్ల కొనసాగుతున్న వివక్ష, అణచివేతలు రూపుమాయాలంటే ఎస్సీ, ఎస్టీలకు అమలవుతున్న మాదిరిగానే బీసీలకు రిజర్వేషన్స్ అవసరం అని భావించి,అందుకు అహర్నిశలు పాటుపడిన ధీశాలి శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పాలకుల నుంచి సానుకూల స్పందన కరువైనా కూడా ఏ మాత్రం నిరాశకు లోనుకాకుండా మరింత పట్టుదల,అకుంఠిత దీక్షా దక్షతలతో రిజర్వేషన్స్ సాధించి పెట్టిన శివశంకర్ అభినవ అంబేద్కర్ అని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్ర మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా, సిక్కిం,కేరళ రాష్ట్రాల గవర్నర్ గా పేద, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాలకు, దేశానికి శివశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు. ఆ మహనీయుడు తెలంగాణ ముద్దుబిడ్డ కావడం మనందరికి గర్వకారణమన్నారు. ఆయన స్ఫూర్తితో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని, ట్యాంక్ బండ్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నిలువెత్తు కాంస్య విగ్రహాలు నెలకొల్పాలని ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధు ఆశీస్సులు



**ఖమ్మం బ్యూరో, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం, ఖమ్మం కార్పొరేషన్‌లో పలు వివాహ వేడుకలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంఎల్సీ తాతా మధుసూదన్ శనివారం సాయంత్రం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముందుగా ఖమ్మం కార్పొరేషన్ మోతీ నగర్ వాస్తవ్యులు నల్లమల శ్రీనివాసరావు-పార్వతి ల కుమారుడు మేఘనాథ్ చౌదరి వివాహం మద్దినేని రమేష్ బాబు-మంగతాయి ల కుమార్తె సింధుతో శుక్రవారం రాత్రి ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నందు జరిగింది ఈ సందర్భంగా నామ శనివారం సాయంత్రం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఖమ్మం పట్టణం విజయనగర్ కాలనీ వాస్తవ్యులు పగడాల చంద్రయ్య యాదవ్-నాగమణి ల కుమారుడు పగడాల రవి వివాహం మహబూబాబాద్ జిల్లా, ఇనగుర్తి వాస్తవ్యులు నిమ్మల వెంకన్న యాదవ్-యాకలక్ష్మిల కుమార్తె నవ్యతో ఖమ్మం బైపాస్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా జరగగా ఈ వివాహ వేడుకలో నామ పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదిగొండ, వనం కృష్ణాపురం వాస్తవ్యులు బత్తుల బసవపున్నయ్య కుమార్తె సుప్రజ వివాహం శశితేజతో జూబ్లీపురలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరగగా ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పిల్ల పాపలతో ఆనందంగా జీవించాలని మాజీ ఎంపీ నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అర్జేసి కృష్ణ, కనకమేడల సత్యనారాయణ, పోట్ల ప్రసాద్, నంబూరి సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, కొండబాల వెంకన్న తదితర నాయకులతో పాటు బిఆర్ఎస్ యువత రేగళ్ల కృష్ణప్రసాద్ (కేపీ), షారుక్ పాల్గొన్నారు.

# నాణ్యమైన మిరప నారు పెంచండి

## జిల్లా ఉద్యాన అధికారి ఎంవీ మధుసూదన్



**ఖమ్మం టౌన్, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** మిరప నర్సరీ యజమానులు తప్పనిసరిగా నర్సరీ చట్టంపై ప్రకారం ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, కల్తీ నారును నివారించి, నాణ్యమైన నారును రైతులకు అందించాలని జిల్లా ఉద్యాన అధికారి యం.వి.మధుసూధన్ కోరారు. తెలంగాణ ప్రభుత్వం వారు కల్తీ నారుని అరికట్టి, ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చే విధంగా ఉద్యాన శాఖ ద్వారా మిరప నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్దీకరణ చట్టం 2017 తీసుకోచ్చినదని వివరించారు. ఈ రోజు కల్లూరు మండలంలోని చిన్నకోరుకొండి గ్రామములోని లక్ష్మి నారాయణ, హరీష్ మరియు ఖాదర్ ల మిరప నర్సరీ ను ఉద్యాన అధికారి నగేష్ తో కలసి తనిఖీ చేసి ఈ విధంగా తెలిపారు. జిల్లాలోని నర్సరీ యజమానులు తప్పనిసరిగా నర్సరీ చట్టంపై అవగాహన ఉండాలని, నర్సరీ చట్టం 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహించకూడదని, ప్రభుత్వ ఆమోదం నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు మరియు నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలని, రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారు ను పెంచాలని, రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలని, నర్సరీ లైసెన్స్ నంబరు తో ముద్రించిన బిల్లు మాత్రమే కొనుగోలుదారుకు/ రైతులకు ఇవ్వాలని, నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దునని, నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు కూడా విధించి, నర్సరీ లైసెన్సును శాశ్వతంగా రద్దుపరిచి నర్సరీని మూసివేయబడునని హెచ్చరించారు. తదుపరి దారుక బంజర లోని రైతు ఖాదర్ కు చెందిన ఆయిల్ పామ్ తోట ను పరిశీలించారు. అధిక ఆదాయం సమకూర్చే, నష్టాలు లేని పంట అని రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టనలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలక పాత్ర

## డి.సి.సి కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ వేడుకలు

## పార్టీ జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం, 09 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ముంబై సమావేశాల ప్రసంగించిన ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం. ఈ సందర్భంగా స్వతంత్ర భారత కోసం ఉద్యమాలు, ఉవ్వెత్తున ఎగిసిపడటానికి క్విట్ ఇండియా ఉద్యమం ముఖ్య పాత్ర పోషించింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశం కోసం, బ్రిటిష్ పాలనను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని 1942 ఆగస్టు 8న మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, బాంబే సమావేశంలో ప్రారంభించిన ఉద్యమం. దీనిని ఆగస్టు ఉద్యమం అని కూడా అంటారు. క్రిప్స్ మిషన్ విఫలమైంది, 1942 ఆగస్టు 08 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో, గాంధీ చావో బ్రతుకో డూ ఆర్ డై కి పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశ నుంచి క్రమబద్ధమైన బ్రిటిష్ ఉపసంహరణ కోరుతూ, భారీ నిరసనలు ప్రారంభించింది. యుద్ధంలో మునిగి ఉన్నప్పటికీ దీనిపై చర్యలు తీసుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం సిద్ధంగానే ఉంది. గాంధీ ప్రసంగించిన గంటలోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్ని విచారణనేది లేకుండా జైల్లో వేసింది. ఇలాంటి అనేక ఉద్యమాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మహాత్మా గాంధీ ని అనుసరించుకు దేశం మొత్తం క్విట్ ఇండియా ఉద్యమాన్ని, డూ ఆర్ డై అనే నినాదంతో ప్రారంభించి, దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఉద్యమాల ఎందరో ఉద్యమ వీరులు అసువులు బాసారు. ఆనాటి ఉద్యమ పటిమను ప్రశంసిస్తూ, ఈనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం, మనం ఈనాడు స్వతంత్ర భారతంలో జీవించటం ఆనాటి ఉద్యమం పటిమేనని,ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ.యన్.టి యు.సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,కమతం రామకృష్ణ, వాసీం, జాకీర్ హుస్సేన్, జాని మియా,పర్వత శ్రీనివాస్, కాళంగి కనకరాజు, గడ్డం వెంకటయ్య,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు, కాశిని శ్రీనివాస్ ,కొలికపొంగు రమేష్, రమణ, చల్లా ప్రతిభారెడ్డి, ఊరుకొండ చంద్రిక, కొత్తపల్లి పుష్ప, అన్నపూర్ణ, సుకన్య, రమాదేవి, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.